ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets

సోమవారం 26-01-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 230 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## బంగ్లాదేశ్‌లో మరో దారుణం.. మరో హిందూ యువకుడి సజీవదహనం



2 లో

## పొలంలో దారుణం.. ఇద్దరు యువకులు సజీవ దహనం



2 లో

## ఇరాన్ వైపు అమెరికా యుద్ధనౌకలు..

దాడి భయంతో బంకర్లోకి సుప్రీం లీడర్



2 లో

## మరో ఘోర బస్సు ప్రమాదం..

ముగ్గురు మృతి, 15 మందికి గాయాలు



2 లో

## నాంపల్లి అగ్నిప్రమాదం మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియ



2 లో

## పిజ్జా షాపులో వేధింపులు.. భవనం పైనుంచి దూకేసిన ప్రేమికులు



2 లో


## పంజాగుట్ట కాలేజీలో డ్రగ్స్ కలకలం..

డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ ఐదుగురు విద్యార్థులు



2 లో

# ప్రేమలో విఫలం.. ప్రియుడి భార్యకు హెచ్‌ఐవీ ఇంజెక్షన్ ఇచ్చిన ఎక్స్ లవర్..!





2 లో

న్యూస్ డెస్క్, 25 జనవరి (ఇది కద నిజం): కర్నూలు జిల్లాలో ఓ మాజీ ప్రియురాలు అరాచకం సృష్టించింది. ప్రేమించిన వ్యక్తి మరో యువతిని పెళ్లి చేసుకున్నాడని ఘాతుకానికి తెగబడింది. ఎలాగైనా పగ తీర్చుకోవాలని నిర్ణయానికి వచ్చింది. దీంతో ప్రియుడి భార్యకు హెచ్‌ఐవీ వైరస్ ఇంజెక్షన్ ఇచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 9న ఓ వైద్యురాలు ఆసుపత్రి నుంచి స్కూటీపై ఇంటికి వెళ్తుండగా కేసి కెనాల్ గట్టుపై గుర్తు తెలియని వ్యక్తులు ఢీకొట్టారు. వైద్యురాలు స్కూటీపై నుంచి కిందపడగానే పక్కనే ఉన్న ముగ్గురు మహిళలు, ఓ వ్యక్తి పరుగున కింద పడ్డ డాక్టర్ దగ్గరకు వచ్చారు. సాయం చేస్తున్నట్లు నటించి ఆ మహిళా డాక్టర్‌కు ఓ ఇంజెక్షన్ ఇచ్చారు. ఆ బాధితురాలు గట్టిగా అరిచింది. అక్కడి నుంచి ఈ నలుగురు పరారయ్యారు. ఆ డాక్టర్ తనకు ఇచ్చిన ఇంజక్షన్‌పై అనుమానంతో పోలీసులకు కంప్లైంట్ చేసింది.

కేసు దర్యాప్తులో భాగంగా మహిళా డాక్టర్ స్కూటీ పడిపోయిన ప్రాంతంలోని సీసీ కెమెరాలు, సెల్ టవర్ లొకేషన్ ఆధారంగా ఆ సమయంలో అక్కడ ఉన్న నలుగురు నిందితులను గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించారు.పోలీస్ దర్యాప్తులో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. బాధితురాలైన వైద్యురాలు భర్తకు ఇంజక్షన్ గుచ్చిన మహిళకు గతంలో సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు తేలింది.

# ఎక్కడ సర్ ఉంటే, అక్కడ ఓట్ల దొంగతనం జరుగుతుంది



2 లో

న్యూస్ డెస్క్, 25 జనవరి (ఇది కద నిజం): కాంగ్రెస్ నేత, ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) పై ఆరోపణలు చేశారు. ఎన్నికల కమిషన్ ఓట్లను దొంగిలించడానికి ప్రణాళికాబద్ధమైన కుట్రలో కీలక భాగస్వామిగా మారిందని ఆరోపించారు. ఓటర్లను ఎంపిక చేసి, ఓటు హక్కును తొలగించడానికి ఎన్నికల జాబితాను ఎస్ఐఆర్ దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు.


గుజరాత్‌లో ఎస్ఐఆర్ పేరుతో జరుగుతున్నది పరిపాలనాపరమైన కసరత్తు కాదని, ఒక వ్యక్తి-ఒక ఓటు అనే రాజ్యాంగ సూత్రాన్ని దెబ్బతీసి, ప్రజల బదులుగా బీజేపీనే అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో ఈ చర్యలకు పాల్పడుతోందని, సర్ ఉన్న చోటల్లా ఓటు దొంగతనం జరుగుతోందని, గుజరాత్‌లో కూడా ఇదే విధంగా ప్రణాళికాబద్ధమైన కుట్ర జరుగుతోందని రాహుల్ గాంధీ ఎక్స్‌లో ఆరోపించారు. కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చేచే నిర్దిష్ట వర్గాలు, కులాలు, పోలింగ్ బూత్‌ల నుంచి ఓట్లను తొలగించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒకే పేరుతో వేల సంఖ్యలో అభ్యంతరాలు దాఖలయ్యాయని, బీజేపీకి ఓటమి భయం ఉన్న చోట్ల ఓటర్లు సిస్టమ్ నుంచి మాయమవుతున్నారని అన్నారు.

# నాడు విమర్శలు.. నేడు ప్రశంసలు.. యూకేపై ట్రంప్ యూటర్న్

న్యూస్ డెస్క్, 25 జనవరి (ఇది కద నిజం): ఆఫ్ఘనిస్థాన్ లో పోరాడిన బ్రిటన్ సైనికులు మహావీరులు.. యూకే సైన్యం ప్రపంచంలోనే అత్యుత్తమం అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్రూత్ సోషల్ లో ఇంట్రెస్టింగ్ పోస్ట్ చేశారు. ఆఫ్ఘనిస్థాన్ యుద్ధంలో పాల్గొన్న యూకే సైనికులను డొనాల్డ్ ట్రంప్ "ప్రపంచంలోనే గొప్ప యోధులు"గా అభివర్ణించారు. నాటో సైనికులు ముందుబాటులో పాల్గొనలేదంటూ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. తాజాగా ట్రంప్ సోషల్ మీడియా వేదికగా బ్రిటన్ సైనికుల ధైర్యాన్ని కొనియాడారు.

"యూకేకు చెందిన గొప్ప, ధైర్యవంతులైన సైనికులు ఎప్పటికీ అమెరికాతోనే ఉంటారు. ఆఫ్ఘనిస్థాన్లో 457 మంది ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. వారు ప్రపంచంలోనే అత్యుత్తమ యోధుల్లో ఒకరు. ఈ బంధం ఎప్పటికీ తెగదు. యూకే సైన్యం హృదయంతో, ఆత్మతో పోరాడింది. అమెరికా తప్ప ప్రపంచంలో ఎవ్వరూ వారికి సమానులు కారు" అంటూ ట్రంప్ ప్రశంసలు కురిపించారు.

నాటోపై వ్యాఖ్యలతో దుమారం: ఇటీవల ట్రంప్ నాటో దేశాలపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీశాయి. ఆఫ్ఘనిస్థాన్ యుద్ధ




2 లో

సమయంలో నాటో మిత్ర దేశాల సైనికులు ముందు వరుసలో ఉండకుండా కొంత దూరంగా ఉన్నారని, అమెరికా సైన్యమే ముందున్నదని ట్రంప్ వ్యాఖ్యానించారు. దీనిపై బ్రిటన్ సహా పలు యూరోపియన్ దేశాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో బ్రిటన్ ప్రధాని కియర్ స్టార్మర్ శనివారం ట్రంప్‌తో నేరుగా ఫోన్‌లో మాట్లాడారు. డౌనింగ్ స్ట్రీట్ విడుదల చేసిన ప్రకటనలో.. "ఆఫ్ఘనిస్థాన్లో పక్కపక్కనే పోరాడిన బ్రిటిష్, అమెరికన్ సైనికుల త్యాగాలను ఎప్పటికీ మర్చిపోవద్దని ప్రధాని స్పష్టం చేశారు. అనేక మంది తిరిగి స్వదేశానికి రాలేదని గుర్తుచేశారు" అని పేర్కొన్నారు.

# ఆ హోటల్ ఫోటోలు త్వరలోనే బయటపెడుతా.. భట్టి వ్యాఖ్యలకు హరీశ్ రావు కౌంటర్




2 లో

న్యూస్ డెస్క్, 25 జనవరి (ఇది కద నిజం): సీఎం రేవంత్ రెడ్డిని బొగ్గు స్కామ్ నుంచి బయటపడేసేందుకు భట్టి విక్రమార్క ప్రయత్నం చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ పై భట్టి అవాస్తవాలు మాట్లాడారన్నారు. రేవంత్ రెడ్డే అవినీతి చేస్తున్నారంటే ఆయనతో మాట్లాడటమేంటని ప్రశ్నించారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. సింగరేణిలో నైని, సోలార్ స్కామ్‌లే కాదని ఇంకా చాలా కుంభకోణాలు ఉన్నాయని వాటిని త్వరలోనే బయటపెడతానన్నారు. సైట్ విజిట్ విధానం లోపభూయిష్టం అని ఇది వద్దని సింగరేణికి ఫిర్యాదులు వచ్చింది నిజం కాదా? ఈ విషయం మీటింగ్‌లో మాట్లాడారా లేదా బయటపెట్టాలని భట్టికి చాలెంజ్ చేశారు. మినిట్స్ ఆఫ్ ది మీటింగ్స్ బయటపెట్టాలన్నారు. తమ వద్ద ఆధారాలు ఉన్నాయన్నారు.




# తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై అప్డేట్

## జిల్లా కలెక్టర్లకు ఎస్ఈసీకీలక ఆదేశాలు

- ➩మున్సిపల్ ఎన్నికలపై ఎస్ఈసీ యుద్ధప్రాతిపదిక ఏర్పాట్లు
- ➩పరిశీలకులకు ప్రత్యేక శిక్షణ.. పారదర్శకతే లక్ష్యం
- ➩ఖర్చుల నియంత్రణ, కోడ్ అమలుపై కమిషనర్ స్పష్టమైన సూచనలు
- ➩32 జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష
- ➩పోలింగ్ సిబ్బంది ఎంపిక, సున్నిత ప్రాంతాల మ్యాపింగ్ పూర్తి
- ➩ప్రభుత్వ గ్రీన్ సిగ్నల్ కోసం ఎదురు చూపులు
- ➩ఎన్నికల వేడెక్కింపు.. అన్ని పార్టీల్లో ఉత్కంఠ


మిగతాది 2 లో

న్యూస్ డెస్క్, 25 జనవరి (ఇది కద నిజం)

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగేందుకు ముహూర్తం దగ్గరపడుతోంది. ఎన్నికలను అత్యంత పారదర్శకగా, నిష్పక్షపాతంగా నిర్వహించడమే లక్ష్యంగా రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తోంది. శనివారం హైదరాబాద్‌లోని ఎన్నికల సంఘం కార్యాలయంలో సాధారణ, వ్యయ పరిశీలకులకు వారి విధులపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.

# కాంగ్రెస్‌లోకి వచ్చేందుకు బీఆర్ఎస్ మాజీ మంత్రి ప్రయత్నం

కడియం సంచలన వ్యాఖ్యలు



2 లో

న్యూస్ డెస్క్, 25 జనవరి (ఇది కద నిజం): కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేందుకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రయత్నించారని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు.అయితే ఎర్రబెల్లి దయకర్ నీచ బుద్ధి సీఎం రేవంత్ రెడ్డికి తెలుసు కాబట్టి ఆయనను పార్టీలోకి రానివ్వలేదన్నారు.

# బీఆర్ఎస్ సంచలన నిర్ణయం.. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి బహిష్కరణ




2 లో

న్యూస్ డెస్క్, 25 జనవరి (ఇది కద నిజం): తెలంగాణ రాజకీయాల్లో భారత రాష్ట్ర సమితి ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఛానెల్ ను బహిష్కరిస్తున్నట్లు పార్టీ అధికారికంగా ప్రకటించింది. ఈ నెల 23న సదరు ఛానెల్‌లో జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు పట్ల ఆ ఛానెల్ ప్రతినిధి వెంకటకృష్ణ వ్యవహరించిన తీరును పార్టీ తీవ్రంగా ఖండించింది.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం


## కాంగ్రెస్‌లోకి వచ్చేందుకు బీఆర్ఎస్ మాజీ మంత్రి ప్రయత్నం.. కడియం సంచలన వ్యాఖ్యలు

న్యూస్ డెస్క్, 25 జనవరి (ఇది కద నిజం): కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేందుకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రయత్నించారని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఎర్రబెల్లి దయకర్ నీచ బుద్ధి సీఎం రేవంత్ రెడ్డికి తెలుసు కాబట్టి ఆయనను పార్టీలోకి రానివ్వలేదన్నారు. మీడియాతో మాట్లాడిన కడియం శ్రీహరి.. ఎర్రబెల్లికి సీఎం రేవంత్ రెడ్డిని అనే స్థాయి లేదని దుయ్యబట్టారు. చిన్న మెదడు చితికి ఏం మాట్లాడుతున్నారో కూడా అర్థం కావట్లేదన్నారు. మనవరాలి వయసున్న అమ్మాయి చేతిలో ఎర్రబెల్లి ఓడిపోయారని హోల్ సేల్ గా టీడీపీ ఎమ్మెల్యేలను కేసీఆర్ కు అమ్మిన చరిత్ర ఆయనదని విమర్శించారు.

గజ దొంగకు తోడు ముగ్గురు స్టువర్టుపురం దొంగలు: గజ దొంగ రాజయ్యకు తోడుగా మరో ముగ్గురు స్టువర్టు పురం దొంగలు తోడయ్యారాని 2023లో రాజయ్యకు టికెట్ ఇవ్వొద్దని కేసీఆర్ కు ఎర్రబెల్లి, పోచంపల్లి, పల్లా రాజేశ్వర్ రెడ్డి చెప్పారని ఆరోపించారు. మున్సిపాలిటీని గెలిపించే పరిస్థితి రాజయ్యకు లేదని కేసీఆర్ కు చెప్పి ముగ్గురు స్టేషన్ ఘన్ పూర్ కు ఇన్ చార్జీలుగా ఉండి రాజయ్యను నాశనం చేసేందుకు కుట్ర చేస్తున్నారని హాట్ కామెంట్స్ చేశారు.

## ఆ హోటల్ ఫోటోలు త్వరలోనే బయటపెడుతా.. భట్టి వ్యాఖ్యలకు హరీశ్ రావు కౌంటర్

మొదటి పేజీ తరువాయి

సీఎం బావమరిది ఏ హోటల్ లో కూర్చుని టెండర్లు నిర్ణయించారో మాకు తెలుసని ఆఫోటోలు కూడా సమయం వచ్చినప్పుడు బయటపెడతామన్నారు.

ఎక్కడ మాట్లాడుదామో చెప్పు: టెండర్ల విషయంలో తాను అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా భట్టి దాటవేశారని ఈ విషయంలో మసిపూసి మారెడుకాయ చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ పై భట్టి అవాస్తవాలు చెప్పారన్నారు. సింగరేణి టెండర్ల ప్రక్రియలో పారదర్శకత లేదని ఆరోపించారు. సైట్ విజిట్ నిబంధన బీఆర్ఎస్ హాయంలోనే వచ్చిందని భట్టి అబద్ధం చెప్పారన్నారు. సింగరేణి టెండర్లను సీఎంపీడీఐ, మెకాన్, ఆర్ఐపీడీఎస్ పరిశీలిస్తాయి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తమ వారికి టెండర్లు ఇచ్చుకునేందుకే ఈ సంస్థలను పక్కన పెట్టారని ఆరోపించారు. 2018 నుంచే సైట్ విజిట్ నిబంధన ఉందని భట్టి మాట్లాడారు. కానీ ఓబీ (ఓవర్ బర్డెన్ రిమూవల్) వర్క్స్ కు గతంలో సైట్ విజిట్ విధానమే లేదన్నారు. నిజాన్ని ఒప్పుకోకుండా ఈ నిందను బీఆర్ఎస్ పైకి నెట్టే ప్రయత్నం భట్టి చేస్తున్నారన్నారు. ఓబీ వర్క్స్ లో సైట్ విజిట్ విధానం తీసుకువచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా? ఈ విషయంలో ఎక్కడైనా మాట్లాడుదామో భట్టి చెప్పాలన్నారు. 2025 జనవరిలో భూపాలపల్లిలో ఒక ఓబీ కాంట్రాక్ట్ టెండర్ పిలిచారు. దీనికి సైట్ విజిట్ లేకుండానే చేశారు. అంటే మీ ప్రభుత్వం తొలినాళ్లలో పాత బీఆర్ఎస్ విధానాన్నే ఇక్కడ అమలు చేశారు. ఆ తర్వాత మూడు నెలలకు 2025 మే నెలలో వీఆర్ఓసీ టెండర్ ను సైట్ విజిట్ తో పిలిచారు.దీని లబ్ధిదారుడు సృజన్ రెడ్డి శోధా కన్ స్ట్రక్షన్ అని ఆరోపించారు.

## బీఆర్ఎస్ సంచలన నిర్ణయం.. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి బహిష్కరణ

న్యూస్ డెస్క్, 25 జనవరి (ఇది కద నిజం): తెలంగాణ రాజకీయాల్లో భారత రాష్ట్ర సమితి ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఛానెల్ ను బహిష్కరిస్తున్నట్లు పార్టీ అధికారికంగా ప్రకటించింది. ఈ నెల 23న సదరు ఛానెల్‌లో జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు పట్ల ఆ ఛానెల్ ప్రతినిధి వెంకటకృష్ణ వ్యవహరించిన తీరును పార్టీ తీవ్రంగా ఖండించింది. శాసన మండలి సభ్యుడిని ఉద్దేశించి "గెట్ అవుట్ ఫ్రమ్ మై ఛానల్" అనడం కనీస పత్రికేయ విలువలకు, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని బీఆర్ఎస్ మండిపడింది. తమ పార్టీ నేతపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను ఆంధ్రజ్యోతి ఛానల్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని పార్టీ డిమాండ్ చేసింది. అలాగే ఆంధ్రజ్యోతి వైఖరిలో మార్పు రాకపోవడాన్ని గమనించిన పార్టీ నాయకత్వం, ఇకపై ఆ ఛానెల్ నిర్వహించే ఎలాంటి చర్చా కార్యక్రమాల్లోనూ బీఆర్ఎస్ నాయకులు పాల్గొనకూడదని కఠిన నిర్ణయం తీసుకుంది.

కేవలం చర్చలకే పరిమితం కాకుండా, పార్టీ ప్రధాన కార్యాలయం అయిన తెలంగాణ భవన్‌తో పాటు రాష్ట్రంలోని ఏ జిల్లా కార్యాలయాల్లో జరిగే పార్టీ సమావేశాలకు కూడా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ప్రతినిధులను అనుమతించకూడదని పార్టీ నిర్ణయించింది. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం వాటిల్లే విధంగా కథనాలు ప్రసారం చేయడం, పార్టీ నాయకత్వం పట్ల అసభ్యకరంగా వ్యవహరించడం వంటి చర్యలను ఇకపై సహించేది లేదని పార్టీ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ స్పష్టం చేశారు.

## బంగ్లాదేశ్‌లో మరో దారుణం.. మరో హిందూ యువకుడి సజీవదహనం

న్యూస్ డెస్క్, 25 జనవరి (ఇది కద నిజం): బంగ్లాదేశ్ లో మైనార్టీలపై దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా మరో హిందూ యువకుడిని అల్లరి మూకలు సజీవదహనం చేసిన భయానక ఘటన వెలుగుచూసింది. నార్సింగ్డి ప్రాంతంలో చోటుచేసుకున్న ఈ దారుణం.. స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. శుక్రవారం రాత్రి అల్లరి మూకలు ఓ షాపుపై దాడి చేశాయి. షట్టర్ మూసి పెట్రోల్ పోసి నిప్పంటించడంతో.. షాపుల్ నిద్రిస్తున్న చంచల్ చంద్ర భౌమిక్ (23) అనే యువకుడికి మంటలంటుకుని సజీవదహనమయ్యాడు. అతను మరణించాడని నిర్ధారించుకున్నాకే అల్లరిమూకలు అక్కడి నుంచి పారిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపినట్లు జాతీయ మీడియా సంస్థలు పేర్కొన్నాయి. భౌమిక్ కు తల్లి, ఇద్దరు సోదరులు ఉండగా.. ఒకరు దివ్యాంగుడు. చాలాకాలం క్రితమే తండ్రి చనిపోవడంతో.. భౌమిక్ కుటుంబాన్ని పోషించేందుకు నార్సింగ్డి ప్రాంతం ఓ గ్యారేజీలో ఆరేళ్లుగా పనిచేస్తూ.. అక్కడే ఉంటున్నాడు. అతని ఆదాయంపైనే కుటుంబం జీవనం సాగిస్తోంది. పక్కా ప్లాన్ ప్రకారమే భౌమిక్ ను చంపేశారని కుటుంబ సభ్యులు, షాపు యజమాని ఆరోపిస్తున్నారు. గతంలో దీపు చంద్రదాస్, ఖోకొన్ చంద్రదాస్ లను కూడా అల్లరిమూకలు ఇదే తరహాలో హత్య చేశాయి.

## పొలంలో దారుణం... ఇద్దరు యువకులు సజీవ దహనం



న్యూస్ డెస్క్, 25 జనవరి (ఇది కద నిజం): పొలానికి వెళ్లిన ఇద్దరు యువకులు సజీవ దహనమయ్యారు. ఈ ఘటన నెల్లూరు జిల్లా లో జరిగింది. వరికుంటపాడు మండలం బోనిగర్లపాడు కు చెందిన ఇద్దరు యువకులు గణేశ్, రమేశ్ బైక్ పై పొలం వైపు వెళ్లారు. అయితే పొలానికి రక్షణగా ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలకు బైక్ తగిలింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే అగ్నికి ఆహుతయ్యారు. బైక్ సైతం పూర్తిగా దగ్ధం అయింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఇద్దరు యువకుల మృతదేహాలకు అక్కడే పోస్టుమార్టం నిర్వహించినట్లు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఎంతో ఉత్సాహంగా కనిపించే యువకులు ఇక లేరని తెలిసి బోనిగర్లపాడు విషాదంలో మునిగిపోయింది.

## ఇరాన్ వైపు అమెరికా యుద్ధనౌకలు.. దాడి భయంతో బంకర్లోకి సుప్రీం లీడర్

న్యూస్ డెస్క్, 25 జనవరి (ఇది కద నిజం): ఇరాన్ పై అమెరికా దాడికి సిద్ధమవుతుందన్న సంకేతాలు ఆ దేశాన్ని రోజురోజుకూ భయంగుప్పిట్లోకి నెడుతున్నాయి. ఈ నేపథ్యంలో దేశ అధినేత చుట్టూ అధికారులు రక్షణ గోడలు కడుతున్నారు. ఇందులో భాగంగా దేశ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని టెహ్రాన్లోని ఓ బంకర్ కు తరలించినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. ఇరాన్ పై అమెరికా ఏ క్షణమైనా దాడికి దిగే అవకాశాలెక్కువగా ఉన్నాయని సీనియర్ మిలిటరీ అధికారులు హెచ్చరించిన నేపథ్యంలోనే.. సుప్రీం లీడర్ ను బంకర్ కు తరలించినట్లు తెలుస్తోంది. ఈ బంకర్ ను టెహ్రాన్ లో పలు సొరంగ మార్గాలకు లింక్ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఖమేనీ.. తన కార్యాలయ బాధ్యతలను చిన్న కొడుకైన మసూద్ ఖమేనీకి అప్పగించినట్లు మీడియా వెల్లడించింది. ఎమర్జెన్సీ సమయాల్లో కార్యనిర్వాహక వర్గంతో సమన్వయం చేసే బాధ్యతలు కూడా ఆయనకే అప్పగించినట్లు అక్కడి మీడియా పేర్కొంది. కాగా.. ఈ వార్తలపై ఇరాన్ అధికారులు ఇప్పటి వరకూ ఎలాంటి ప్రకటన చేయలేదు.

## నాడు విమర్శలు.. నేడు ప్రశంసలు.. యూకేపై ట్రంప్ యూటర్న్

మొదటి పేజీ తరువాయి

ఉక్రెయిన్ యుద్ధం నాలుగో సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో రష్యా దాడులను ఎదుర్కొనేందుకు అంతర్జాతీయ మద్దతు కొనసాగాల్సిన అవసరాన్ని కూడా స్టార్మర్ ప్రస్తావించినట్లు సమాచారం. తమ సైనికుల్ని అవమానించేలా వ్యాఖ్యలు చేసినందుకు గాను క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ట్రంప్ యూకే సైనికులపై ప్రశంసలు గుప్పిస్తూ పోస్టు పెట్టడం చర్చనీయాంశంగా మారింది.

ఇటలీ ప్రధాని ఘాటు విమర్శలు

ట్రంప్ వ్యాఖ్యలపై ఇటలీ ప్రధాని జార్జియా మెలోని కూడా తీవ్రంగా స్పందించారు. నాటో మిత్ర దేశాలు వెనకబడ్డాయని ట్రంప్ వ్యాఖ్యలు అంగీకరించలేనివి అంటూ ఎక్స్ (ఠ)లో పోస్టు చేశారు. దాదాపు 20 ఏళ్ల ఆఫ్ఘనిస్థాన్ యుద్ధంలో ఇటలీ 53 మంది సైనికులను కోల్పోయింది. 700 మందికి పైగా గాయపడ్డారు. నాటో దేశాల త్యాగాలను తక్కువ చేసి మాట్లాడటం అనుచితమన్నారు. ముఖ్యంగా మిత్రదేశం అధ్యక్షుడు అలా మాట్లాడితే అసహ్యకరం అని మెలోని వ్యాఖ్యానించారు. నాటో దేశాల సైనికుల పాత్రపై ట్రంప్ వ్యాఖ్యలు అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. ఒకవైపు ఆయన బ్రిటన్ సైనికులను ప్రశంసిస్తుండగా, మరోవైపు గత వ్యాఖ్యలు మిత్రదేశాల్లో అసంతృప్తికి కారణమవుతున్నాయి.

## రాష్ట్రంలో మరో ఘోర బస్సు ప్రమాదం.. ముగ్గురు మృతి, 15 మందికి గాయాలు


న్యూస్ డెస్క్, 25 జనవరి (ఇది కద నిజం): ప్రయాణికులతో వెళ్తున్న బస్సు రోడ్డుపై పార్క్ చేసిన మరో బస్సును వెనకనుంచి బలంగా ఢీకొట్టింది. దిందో ముగ్గురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ షాకింగ్ ఘటన ఆదివారం తెల్లవారుజామున తమిళనాడులోని మదురై జిల్లా మేలూరు సమీపంలో తిరుచ్చి-మదురై జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం ప్రకారం, చెన్నై నుంచి మదురై వెళ్తున్న ఒక ప్రైవేట్ ఓమ్నీ బస్సు టీ తాగడం కోసం రహదారి పక్కన ఆపి ఉంచారు. ఆ సమయంలో అదే మార్గంలో చెన్నై నుంచి మార్తాండం వైపు వెళ్తున్న మరో ఓమ్నీ బస్సు అదుపు తప్పి, ఆగి ఉన్న బస్సును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, కొట్టంపట్టి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తీవ్ర ప్రభావంతో జరిగిన ఈ ఢీకొనడం వల్ల బస్సు వెనుక భాగం పూర్తిగా ధ్వంసమైంది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం మదురైలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. డ్రైవర్ నిద్రమత్తులో ఉండటమే ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు.

## నాంపల్లి అగ్నిప్రమాదం మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియ



న్యూస్ డెస్క్, 25 జనవరి (ఇది కద నిజం): హైదరాబాద్ : నాంపల్లి స్టేషన్ రోడ్డులోని బచ్చా ఫర్నిచర్ మాల్‌లో శనివారం జరిగిన భారీ అగ్నిప్రమాదంలో చనిపోయిన మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ను ప్రకటించింది. ఈ ఘటన అత్యంత దురదృష్టకరమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఈ ఘటనలో ఐదుగురు అమాయకులు ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసిందన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేస్తామని మంత్రి ప్రకటించారు. ఈ మేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీహరి చందనకు తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అగ్నిమాపక నిబంధనలు, భద్రతా ప్రమాణాలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తెలిపారు. ప్రాథమిక విచారణలో షాపు యజమాని నిర్లక్ష్యం వల్లే ఈ అగ్నిప్రమాదం చోటు చేసుకున్నట్లు తేలిందని, సంబంధిత వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## సెల్ఫీ మోజు.. ముగ్గురు ప్రాణాలను తీసింది



న్యూస్ డెస్క్, 25 జనవరి (ఇది కద నిజం): సెల్ఫీ దిగబోయి ముగ్గురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన ఘటన ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా.. ఊరుకొండ మండలం ముచ్చర్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి కుమార్తె సిరి (14) కుమారుడు హిమాన్ష (11) , శ్రీకాంత్ రెడ్డి సోదరి కుమార్తె స్నేహ (15) హైదరాబాదులో చదువుతున్నారు. సెలవులు ఉండడంతో తమ సొంత గ్రామానికి వచ్చారు. ఆదివారం పిల్లలు అందరూ శ్రీకాంత్ రెడ్డి తో గ్రామానికి సమీపంలో ఉన్న వేణుగోపాల్ రెడ్డి అనే రైతు వ్యవసాయ పొలం వద్దకు వెళ్లారు. ఈ క్రమంలో హిమాన్ష వ్యవసాయ పొలంలో ఉన్న నీటి గుంత వద్ద సెల్ఫీ దిగబోయి నీటిలో పడిపోయాడు. అతడిని కాపాడే ప్రయత్నంలో సిరి, నేహా సైతం నీటి గుంటలో పడిపోయారు. అక్కడే ఉన్న వేణుగోపాల్ రెడ్డి కుమార్తె విద్యాధరణి పిల్లలను కాపాడే ఆందోళనలో గోతిలో కాకుండా.. పక్కన లోతు తక్కువగా ఉన్నచోట పడిపోయింది. అరుపులు విని పక్క పొలంలో పనిచేస్తున్న రాణి అనే మహిళ పరుగు పరుగున వచ్చి ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్న విద్యాధరిణి ని బయటకు తీసింది. పిల్లలు ముగ్గురు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోతున్న ఈతరానీ శ్రీకాంత్ రెడ్డి విలవిలలాడాడు. అప్పటికే విషయం చుట్టుపక్కల వారి ద్వారా గ్రామస్తులకు తెలియజేయడంతో అందరూ కూడా చేరి నీటి గుంటలో పడి ప్రాణాలను కోల్పోయిన వారిని వెతికి బయటకు తీశారు. ఒకేరోజు ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోవడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## పిజ్జా షాపులో వేధింపులు.. భవనం పైనుంచి దూకేసిన ప్రేమికులు

న్యూస్ డెస్క్, 25 జనవరి (ఇది కద నిజం): పిజ్జా షాపులో సరదాగా సమయం గడుపుతున్న ప్రేమికులను.. మోరల్ పోలీసింగ్ పేరుతో హిందూ సంస్థకు చెందిన సభ్యులు చుట్టుముట్టి వేధించగా.. భయంతో భవనం రెండో అంతస్తు నుంచి దూకి తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్లోని షాజహాన్ పూర్లో వెలుగుచూసింది. బాధితులు ఓ పిజ్జాషాపులో రెండో అంతస్తులో కూర్చుని మాట్లాడుకుంటున్న సమయంలో ఓ హిందూత్వ అనుబంధ సంస్థకు చెందిన కార్యకర్తలు వారిని అడ్డుకుని వరుస ప్రశ్నలతో వేధించారు. వాగ్వాదం జరుగుతున్న సమయంలోనే ప్రేమికులు.. తమ పరువు పోతుందని భయాందోళనకు గురై.. కిటికీలో నుంచి కిందికి దూకేశారు. దీంతో ఇద్దరికీ తీవ్రగాయాలయ్యాయి.సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆ జంట పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతుండటంతో పోలీసులు విచారణ వేగవంతం చేశారు. ప్రేమికులను వేధించే హక్కు ఎవరికీ లేదని పోలీసులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## పంజాగుట్ట కాలేజీలో డ్రగ్స్ కలకలం.. డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ ఐదుగురు విద్యార్థులు

న్యూస్ డెస్క్, 25 జనవరి (ఇది కద నిజం): హైదరాబాద్ పంజాగుట్టలోని ఓ కాలేజీకి చెందిన విద్యార్థులు డ్రగ్స్ తీసుకుంటూ పోలీసులకు చిక్కడం కలకలం రేపింది. పంజాగుట్ట నాగార్జున సర్కిల్ పరిధిలో ఐదుగురు విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు10 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. నాగార్జున సర్కిల్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఐదుగురు యువకులను గమనించిన పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో వారు డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు గుర్తించారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, ఐదుగురూ ఒకే కాలేజీకి చెందిన విద్యార్థులుగా పోలీసులు నిర్ధారించారు. డ్రగ్స్‌ను ఎక్కడి నుంచి సేకరించారు, ఎవరి ద్వారా సరఫరా జరుగుతోంది అనే కోణంలో పోలీసులు లోతైన విచారణ చేపట్టారు. ఈ ఘటనతో పంజాగుట్ట ప్రాంతంలో ఒక్కసారిగా ఉత్కంఠ నెలకొంది. కాలేజీ విద్యార్థుల్లో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు సేకరిస్తున్న పోలీసులు, డ్రగ్ సరఫరా వెనుక ఉన్న నెట్‌వర్క్‌ను బయటపెట్టేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

## ప్రేమలో విఫలం.. ప్రియుడి భార్యకు హెచ్ఐవీ ఇంజెక్షన్ ఇచ్చిన ఎక్స్ లవర్..!

మొదటి పేజీ తరువాయి

ఆ వైద్యురాలికి సహాయం చేస్తున్నట్లు నటించిన ఆ నలుగురిలో మంత్రాలయానికి చెందిన భూమా జశ్వంత్, శృతిలతో పాటు బీచుపల్లి బోయ వసుంధర అలియాస్ వేదవతి (కర్నూలు), కొంగె జ్యోతి (ఆదోని) ఉన్నారు. నిందితుల్లో ఒకరైన వసుంధర అనే మహిళ నర్సుగా విధులు నిర్వహిస్తోంది. ఆమె గతంలో ఓ డాక్టర్ కింద పని చేసింది. దీంతో ఆమె ఆ వైద్యుడిని ప్రేమించింది. ఆ వైద్యుడు వసుంధరను కాదని మరో డాక్టర్‌ను పెళ్లి చేసుకున్నాడు. దీంతో వసుంధర ఆ డాక్టర్‌పై పగ పెంచుకుంది. ఆ వైద్యురాలికి హెచ్ఐవీ ఇంజెక్షన్ చేయాలని ప్లాన్ వేసింది. ఈక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హెచ్ఐవీ రోగుల నుంచి ఇతర నర్సు సాయంతో హెచ్ఐవీ వైరస్‌తో కూడిన రక్తాన్ని సేకరించింది. పక్కా ప్లాన్‌తో తన ప్రియుడిని పెళ్లి చేసుకున్న ఆ మహిళా డాక్టర్‌కు ఇంజెక్ట్ చేసింది.

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై అప్డేట్ జిల్లా కలెక్టర్లకు ఎస్ఈసీకీలక ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియలో పరిశీలకుల పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఖర్చుల నియంత్రణ, ప్రవర్తనా నియమావళి అమలు, క్షేత్రస్థాయిలో తలెత్తే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడంపై అధికారులకు అవగాహన కల్పించారు. మున్సిపల్ శాఖ కమిషనర్ డాక్టర్ టీకే శ్రీదేవి, ఎస్ఈసీ కార్యదర్శి లింగ్యానాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొని ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన సాంకేతిక అంశాలను వివరించారు.

వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష శిక్షణ అనంతరం రాణి కుముదిని 32 జిల్లాల కలెక్టర్లు, పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో కీలక ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్, కౌంటింగ్ సిబ్బంది ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. మౌలిక సదుపాయాలతో కూడిన కేంద్రాల గుర్తింపు, సున్నితమైన ప్రాంతాల మ్యాపింగ్, బ్యాలెట్ బాక్సులు, ఈవీఎంలు, ఇతర సామగ్రిని సిద్ధం చేయడంపై చర్చించారు.

ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం సిద్ధంగా ఉందని, శాంతిభద్రతల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్ని జిల్లాల కలెక్టర్లు నివేదించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ఎస్ఈసీ సర్వం సిద్ధం చేసింది. రాబోయే వారం రోజుల్లోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉందని సమాచారం. ఓటర్ల జాబితా సవరణ, వార్డుల వారీగా ఓటర్ల విభజన ఇప్పటికే పూర్తి కావడంతో అధికారులు ఇప్పుడు క్షేత్రస్థాయి పనులపై దృష్టి సారించారు. కాగా, మున్సిపల్ ఎన్నికల కోసం ఆశావాహులు ఎదురు చూస్తున్నారు. ఈ ఎన్నికల్లో సత్తా చాటాలని అన్ని పార్టీలు ఉవ్విలూరుతున్నాయి. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు దక్కించుకున్న అధికార కాంగ్రెస్ అదే ఊపును ఈ ఎన్నికల్లోనూ కొనసాగించాలని భావిస్తోంది.

## ఎక్కడ సర్ ఉంటే, అక్కడ ఓట్ల దొంగతనం జరుగుతుంది

న్యూస్ డెస్క్, 25 జనవరి (ఇది కద నిజం): కాంగ్రెస్ నేత, ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) పై ఆరోపణలు చేశారు. ఎన్నికల కమిషన్ ఓట్లను దొంగిలించడానికి ప్రణాళికాబద్ధమైన కుట్రలో కీలక భాగస్వామిగా మారిందని ఆరోపించారు. ఓటర్లను ఎంపిక చేసి, ఓటు హక్కును తొలగించడానికి ఎన్నికల జాబితాను ఎస్ఐఆర్ దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు.

గుజరాత్‌లో ఎస్ఐఆర్ పేరుతో జరుగుతున్నది పరిపాలనాపరమైన కసరత్తు కాదని, ఒక వ్యక్తి-ఒక ఓటు అనే రాజ్యాంగ సూత్రాన్ని దెబ్బతీసి, ప్రజల బదులుగా బీజేపీనే అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో ఈ చర్యలకు పాల్పడుతోందని, సర్ ఉన్న చోటల్లా ఓటు దొంగతనం జరుగుతోందని, గుజరాత్‌లో కూడా ఇదే విధంగా ప్రణాళికాబద్ధమైన కుట్ర జరుగుతోందని రాహుల్ గాంధీ ఎక్స్‌లో ఆరోపించారు. కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చే నిర్దిష్ట వర్గాలు, కులాలు, పోలింగ్ బూత్‌ల నుంచి ఓట్లను తొలగించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒకే పేరుతో వేల సంఖ్యలో అభ్యంతరాలు దాఖలయ్యాయని, బీజేపీకి ఓటమి భయం ఉన్న చోట్ల ఓటర్లు సిస్టమ్ నుంచి మాయమవుతున్నారని అన్నారు.

అలంద్, రాజురాలలో గతంలో ఇదే విధంగా జరిగిందని, ఎస్ఐఆర్ అమలు చేయబడిని గుజరాత్, రాజస్థాన్, ఇతర రాష్ట్రాల్లో కూడా ఇదే బ్లూ ప్రింట్‌ను అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ ఇకపై ప్రజాస్వామ్య రక్షకుడు కాదని, ఓట్ల దొంగతనం కుట్రలో కీలక భాగస్వామిగా మారిందని సంచలన ఆరోపణలు చేశారు. గుజరాత్ కాంగ్రెస్ కూడా ఈసీపై తీవ్ర ఆరోపణలు చేసింది. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాపై అభ్యంరాలకు చివరి తేదీ జనవరి 18గా పెట్టారని, జనవరి 15 వరకు తక్కువ సంఖ్యలో అభ్యంతరాలు వచ్చాయని , కానీ ఆ తర్వాత ఒక్కసారిగా ఫారమ్-7 ద్వారా లక్షల సంఖ్యలో అభ్యంతరాలు వచ్చాయని ఆరోపించింది. ఎన్నికల సంఘం డేటా ప్రకారం 12 లక్షల అభ్యంతరాలు వచ్చాయని చెప్పింది. ఒకే వ్యక్తి పేరుతో డజన్ల కొద్దీ అభ్యంతరాలు వచ్చినట్లు కాంగ్రెస్ ఆరోపిస్తోంది.

## వైభవంగా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి

# రథసప్తమి వేడుకలు



ఇది కద నిజం, యాదాద్రి: యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. పవిత్రమైన ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం స్వామివారు సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు లక్ష్మీ నరసింహుడిని సూర్యప్రభ వాహనంపై ఆలయ మాడ వీధుల్లో వైభవంగా ఊరేగించారు. ముఖ్యంగా ఆలయ తూర్పు రాజగోపురం ముందు స్వామివారిని అధిష్టింపజేసి, అర్చకులు అత్యంత భక్తిశ్రద్ధలతో చతుర్వేద పారాయణం చేశారు. ఈ సందర్భంగా రథసప్తమి విశిష్టతను, సూర్యారాధన ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. ఈ వేడుకలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ వినోద్ రెడ్డి, ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, డిప్యూటీ ఈఓ భాస్కర్ మరియు ఇతర ఆలయ అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. రథసప్తమి ఉత్సవాల్లో భాగంగా రాత్రి వేళ మరో ప్రధాన ఘట్టం జరగనుంది. ఆలయ మాడ వీధుల్లో బంగారు రథంపై లక్ష్మీ నరసింహ స్వామి ఊరేగుతూ భక్తులకు కనువిందు చేయనున్నారు. ఈ వేడుకను వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## భక్తిశ్రద్ధలతో పాతగుట్ట స్వామివారి

# అధ్యయనోత్సవ వేడుకలు



ఇది కద నిజం: పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అధ్యయనోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. జనవరి 24న ప్రారంభమైన ఈ వేడుకలు, విశ్వావసు నామ సంవత్సర మాఘ శుద్ధ నవమి (జనవరి 27) వరకు నాలుగు రోజుల పాటు జరగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజైన ఆదివారం (జనవరి 25) స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో నిత్యారాధనల అనంతరం, శ్రీ పాంచరాత్రాగమ శాస్త్ర రీత్యా పురప్పాట్టు సేవ, తిరుమంజనము, దివ్యప్రబంధ సేవాకాలం వంటి కార్యక్రమాలను ప్రధానార్చకులు, వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కె. వినోద్ రెడ్డి, ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, డిప్యూటీ ఈఓ డి. భాస్కరశర్మ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. దయాకర్ రెడ్డితో పాటు పలువురు అధికారులు, సిబ్బంది మరియు భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అధ్యయనోత్సవాల సందర్భంగా నిర్వహించే పురప్పాట్టు సేవకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఆనాడు ఆళ్వారులు అందించిన దివ్య పాశురాలలోని వర్ణనలకు అనుగుణంగా స్వామివారిని అలంకరించి, ఆళ్వారాదుల సమక్షంలో వేంచేపు చేస్తారు. స్వామివారు అమ్మవారితో కలిసి దివ్య ప్రబంధ గానాన్ని ఆలకిస్తూ, భక్తులకు తిరువీధుల్లో దర్శనమివ్వడం ఈ సేవ యొక్క ప్రత్యేకతగా అర్చకులు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం కూడా ఆలయంలో నిత్యారాధనల అనంతరం పురప్పాట్టు సేవ, దివ్యప్రబంధ సేవాకాలం వైభవంగా జరగనున్నాయి. పారాయణీకులు స్వామివారి సన్నిధిలో ప్రబంధ పారాయణం చేయనున్నారు.

# పులి సంచారంపై

## ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సీరియస్

- డ్రోన్ కెమెరాలతో గాలింపునకు ఆదేశం



ఇది కద నిజం: యాదగిరిగుట్ట మండలం రాళ్ల జనగం గ్రామ పరిధిలోని వ్యవసాయ బావి వద్ద పులి సంచారం కలకలం రేపింది. ఈ ఘటనలో పులి దాడి చేసి ఓ దూడను చంపి రక్తం పీల్చివేసినట్లు గ్రామస్తులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత రైతును ఎమ్మెల్యే ఓదార్చి, ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. అటవీ శాఖ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ట్రాప్ కెమెరాల సహాయంతో,డ్రోన్ కెమెరాల సహాయం తో,ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి గుర్తించాలని తెలిపారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, పశువులను రాత్రి వేళల్లో సురక్షితంగా ఉంచుకోవాలని సూచించారు.చీకటి పడే లోపు గ్రామంలో కి రైతులు చేరుకోవాలన్నారు.పులి సంచారం నేపథ్యంలో గ్రామంలో భయాందోళనలు నెలకొనగా, అటవీ శాఖ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు..

# హిందువులపై అక్రమ కేసులు ఆపాలి

- దర్బార్ మైసమ్మ ఆలయ ఘటనపై డాక్టర్ శశిధర్ ధ్వజం



ఇది కద నిజం,హైదరాబాద్: దర్బార్ మైసమ్మ ఆలయంపై జరిగిన దాడి తర్వాత నెలకొన్న పరిస్థితులపై డాక్టర్ శశిధర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆలయాలపై దాడులు జరుగుతుంటే దోషులను పట్టుకోవడంలో విఫలమైన పోలీసులు, హిందువులపై తప్పుడు కేసులు నమోదు చేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు 28 దేవాలయాలపై దాడులు జరిగాయని, అయితే ఈ ఘటనల్లో పాల్గొన్న ఒక్క ఉగ్రవాదిని కూడా అరెస్టు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. ఆలయాలపై దాడులు జరిగిన ప్రతిసారీ పోలీసులు ఆ ఘటనలను 'మానసిక అస్థిరత' గల వ్యక్తుల పనిగా చిత్రీకరిస్తున్నారని డాక్టర్ శశిధర్ మండిపడ్డారు. ఈ వ్యక్తులు ఎవరు? వారు ఎక్కడి నుండి వస్తున్నారు? అనే నిజాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. పాతబస్తీలో హిందూ సమాజాన్ని లక్ష్యంగా చేసుకుని పోలీసులు వేధింపులకు పాల్పడుతున్నారని, ఇది ముమ్మాటికీ 'రాజ్య హింస' అని ఆయన అభివర్ణించారు. "పాత నగరాన్ని నడుపుతున్నది దారుస్ సలాం ఎజెండానా లేక భారత రాజ్యాంగమా?" అని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. పోలీసుల తీరును నిరసిస్తూ, ముఖ్యంగా మంజు అనే మహిళపై జరిగిన థర్డ్ డిగ్రీ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అక్రమ అరెస్టులు, పోలీసుల వేధింపులపై మహిళా కమిషన్, మానవ హక్కుల కమిషన్ మరియు ఎస్సీ/ఎస్టీ కమిషన్లకు అధికారికంగా ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. వెంటనే హిందువులపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని పోలీస్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ వేధింపులు గనుక కొనసాగితే భారీ ఎత్తున ప్రజా నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశిధర్ తో పాటు ఉమామహేందర్, సురేందర్, కూనల్, నరేందర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉడిత్యాలలో ఘనంగా

## కిరాణా జనరల్ స్టోర్ ప్రారంభోత్సవం





ఇది కద నిజం,ఉడిత్యాల: మండల పరిధిలోని ఉడిత్యాల గ్రామంలో వ్యాపార రంగానికి యువత ముందుకు రావడం శుభపరిణామమని గ్రామ సర్పంచ్ సక్కెర సువర్ణ శ్రీధర్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం గ్రామంలో శేరిగూడ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన కిరాణా అండ్ జనరల్ స్టోర్ షాపును సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండేలా నూతనంగా దుకాణాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కుమార్ చేపట్టిన ఈ నూతన వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు. వ్యాపారస్తులు వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను అందుబాటు ధరల్లో అందిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉడిత్యాల గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొమరవెల్లి లో మొక్కులు

## తీర్చుకున్న పద్మారావు గౌడ్



ఇది కద నిజం, సికింద్రాబాద్ : సికింద్రాబాద్ శాసనసభ్యులు, తెలంగాణా మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ఆదివారం కొమరవెల్లిలో మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతీ ఏటా కొమరవెల్లిలో జాతర జరుగుతున్న రోజుల్లో ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించు కోవడాన్ని పద్మారావు గౌడ్ కుటుంబం చిరకాలంగా ఆనవాయితీ గా మార్చుకొంది. ఈ క్రమంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన పద్మారావు గౌడ్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ప్రధానంగా తనను 40 సంవత్సరాలుగా రాజకీయంగా ఆదరిస్తున్న సికింద్రాబాద్ ప్రజలకు సుఖ సంతోషాలు కలగాలని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు.

# సెలవు దినం కావడంతో

## యాదగిరిగుట్టలో పోటెత్తిన జనవాహిని



ఇది కద నిజం, యాదగిరిగుట్ట: ఆదివారం సెలవు రోజు కావడంతో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే భక్తుల రద్దీ పెరగడంతో ఆలయ పరిసరాలన్నీ కిటకిటలాడయి. స్వామివ దర్శనం కోసం క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. భక్తుల రద్దీ దృష్ట్యా స్వామివారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు 2 గంటల సమయం పడగా, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఒక గంట సమయం పట్టింది. ఆలయంలో నిర్వహించే నిత్య మొక్కు కల్యాణోత్సవంలో అధిక సంఖ్యలో దంపతులు పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. కేవలం ప్రధాన ఆలయమే కాకుండా, కొండ పైన ఉన్న ప్రసాద విక్రయ శాలలు, సత్యనారాయణ స్వామి వ్రత మండపం భక్తులతో నిండిపోయాయి. కొండ కింద ఉన్న విష్ణు పుష్కరిణి వద్ద భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించారు. అటు కారు పార్కింగ్ ప్రాంతం, బస్ స్టాండ్‌లు వాహనాలతో, ప్రయాణికులతో సందడిగా మారాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు, పోలీసులు గట్టి ఏర్పాట్లు చేశారు.

# గీత కార్మికుల సంక్షేమానికి

# ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



ఇది కద నిజం: యాదగిరిగుట్ట మండలం దాతరపల్లి గ్రామంలో గౌడ్ అన్నలు తమ తాటి చెట్ల వద్దకు వెళ్లేందుకు సౌకర్యంగా ఉండేందుకు రోడ్డును మరమ్మతులు చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గౌడ్ అన్నలు ఏర్పాటు చేసిన స్వాగతాన్ని స్వీకరించిన ఆయన, తాటి వనంలో సంప్రదాయ సురా పానకం (కల్లు)ను స్వీకరించారు. అనంతరం గౌడ్ వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సాధకబాధలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ప్రజల జీవనోపాధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గారు పేర్కొంటూ, గౌడ్ అన్నల సంక్షేమానికి అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గౌడ్ సంఘ నాయకులు, స్థానికులు బిఎన్ఎస్ పాల్గొన్నారు.

# లోక కళ్యాణార్థం వికారాబాద్‌లో

# ప్రారంభమైన అతిరుద్ర మహాయజ్ఞం



ఇది కద నిజం, వికారాబాద్: లోక కళ్యాణాన్ని ఆకాంక్షిస్తూ, జన శ్రేయస్సు కోసం వికారాబాద్ పట్టణంలో ఆధ్యాత్మిక వైభవం వెల్లివిరుస్తోంది. ఆధ్యాత్మిక సేవా మండలి (గంగవరం) ఆధ్వర్యంలో పట్టణంలోని చిగుళ్లపల్లి గ్రౌండ్ వేదికగా ఆదివారం 'అతిరుద్ర మహాయజ్ఞం' అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ ఆధ్యాత్మిక వేడుక కోసం నిర్వాహకులు సర్వం సిద్ధం చేయగా, ఈ రోజు ఉదయం గణపతి పూజ మరియు పుణ్యహవాచనం వంటి శాస్త్రోక్త కార్యక్రమాలతో యజ్ఞం అంగరంగ వైభవంగా మొదలైంది. ఈ నెల 25వ తేదీ నుండి 31వ తేదీ వరకు వారం రోజుల పాటు ఈ మహాయజ్ఞం నిరంతరాయంగా కొనసాగనుంది. ప్రతిరోజూ వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య రుద్ర యాగాలు, హోమాలు మరియు రుద్రాభిషేకాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నారు. యజ్ఞం జరుగుతున్నంత కాలం పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనేలా ఆధ్యాత్మిక సేవా మండలి సభ్యులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. వికారాబాద్ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ మహాయజ్ఞాన్ని దర్శించుకుంటున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, ప్రత్యేక పూజల్లో పాల్గొంటూ భక్తులు తన్మయత్వం పొందుతున్నారు. ఏడు రోజుల పాటు జరిగే ఈ క్రతువుతో వికారాబాద్ ప్రాంతం శివనామస్మరణతో మారుమోగుతోంది.

# రైతన్న నోట్లో మట్టి కొట్టిన కాంగ్రెస్ సర్కార్

- కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నాసిరకం రోటవేటర్లు ఇచ్చి వంచించింది
- పంపిణీ చేసిన 24 గంటలకే పరికరాలు విరిగిపోయాయి
- రైతు చెల్లించిన రూ. 76 వేల సొమ్ము వృథా
- అధికారులు స్పందించకుండా కాలయాపన
- బీఆర్ఎస్ నేత వెంకటరెడ్డి ఆగ్రహం



ఇది కద నిజం, నవాబుపేట, జనవరి 24: తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు అన్నం పెట్టే రైతులను కూడా నిలువునా మోసం చేస్తోందని బీఆర్ఎస్ నవాబుపేట మండల ప్రచార కార్యదర్శి అసి రెడ్డి గారి వెంకటరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం రోజులు గడపడం తప్ప, ప్రజా సంక్షేమంపై కనీస చిత్తశుద్ధి లేదని ఆయన విమర్శించారు. రైతుల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యం సబ్సిడీ పరికరాల పంపిణీలో స్పష్టంగా కనిపిస్తోందని ఆయన ఆరోపించారు.

**24 గంటలు గడవకముందే విరిగిపోయిన పరికరాలు**

ఈ నెల 23న (శుక్రవారం) ఎమ్మెల్యే కాలే యాదయ్య, మండల వ్యవసాయ అధికారి చేతుల మీదుగా రైతులకు సబ్సిడీపై రోటవేటర్లను పంపిణీ చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ పంపిణీ జరిగిన 24 గంటలు కూడా గడవకముందే ఆ పరికరాల అసలు రంగు బయటపడింది. పులుమామిడి గ్రామానికి చెందిన చిన్నోళ్ల మధుసూదన్ రెడ్డి, సింగపూర్ శ్రీనివాస్ రెడ్డితో పాటు ములమడ గ్రామానికి చెందిన రైతులకు అందిన రోటవేటర్లు నాణ్యత లోపంతో అప్పుడే విరిగిపోయాయి. కనీసం పొలంలో పని కూడా ప్రారంభించకముందే పరికరాలు దెబ్బతినడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాణ్యత లేని 'భూమి' కంపెనీ రోటవేటర్లను రైతులకు అంటగట్టారని, దీనిపై వ్యవసాయ అధికారిని సంప్రదిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వెంకటరెడ్డి విమర్శించారు. "విడిభాగాలు కొరియర్‌లో వస్తాయని చెప్పి అధికారులు కాలయాపన చేస్తున్నారే తప్ప, క్షేత్రస్థాయికి వచ్చి నష్టాన్ని పరిశీలించడం లేదు" అని ఆయన మండిపడ్డారు. రైతులు తమ వాటాగా చెల్లించిన రూ. 76 వేలకు విలువ లేకుండా పోయిందని, ఇప్పుడు రిపేర్ల కోసం అదనపు ఖర్చు భరించాల్సి రావడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, నాణ్యత లోపంతో ఉన్న రోటవేటర్ల స్థానంలో కొత్త పరికరాలను రైతులకు అందజేయాలని వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. రైతులకు జరిగిన ఆర్థిక నష్టాన్ని ప్రభుత్వం భరించాలని, లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. అధికారుల నిర్లక్ష్యంపై, నాణ్యత లేని వస్తువుల సరఫరాపై ఉన్నతాధికారులు విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కోనసీమ జిల్లా కొత్తపేట..

## కూటమి ప్రభుత్వంలో పల్లెలు కళకళ...

**మౌలిక వసతులు కల్పనతో అభివృద్ధి పరుగులు...**

**కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...**



కూటమి ప్రభుత్వంలో పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పన వేగంగా జరుగుతుందని, దానితో గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆదివారం ఆలమూరు మండలంలో ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం, రహదారి మరమ్మత్తు పనుల ప్రారంభం కార్యక్రమాల్లో ఆయన కొత్తపేట జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్నారు. మొదటగా చొప్పెల్లలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించారు. అనంతరం రూ.35లక్షల నిధులతో చేపట్టిన సంధిపూడి - వెదురుమూడి ఆర్ అండ్ బి రహదారి మరమ్మత్తు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం రూ.30లక్షలతో చేపట్టనున్న చింతలూరు ప్రధాన రహదారి మరమత్తు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి టెండర్లలో 'పెద్ద చేప'ను కాపాడేందుకే బీఆర్ఎస్ డ్రామాలు

- కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు



ఇది కద నిజం, బంజారాహిల్స్: సింగరేణి కాంట్రాక్టుల వ్యవహారంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కేవలం కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసమే పాకులాడుతున్నాయని, కార్మికుల కష్టాలను ఎవరూ పట్టించుకోవడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆమె మాట్లాడుతూ.. సింగరేణిలో జరుగుతున్న టెండర్ల వ్యవహారంపై కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం బావమరిది సృజన్ రెడ్డికి వచ్చిన రూ. 250 కోట్ల కాంట్రాక్టును 'చిన్న చేప'గా అభివర్ణించిన ఆమె, మేఘా కృష్ణారెడ్డికి కట్టబెట్టాలని చూస్తున్న రూ. 25 వేల కోట్ల కాంట్రాక్టు అనే 'పెద్ద తిమింగలాన్ని' కాపాడేందుకే బీఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

గతంలో సృజన్ రెడ్డికి బీఆర్ఎస్ హయాంలోనే కాంట్రాక్టులు ఇచ్చారని, అప్పుడు ఆయన రేవంత్ రెడ్డి బావమరిది అని గుర్తుకు రాలేదా అని ఆమె ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేత హరీష్ రావు (గుంటనక్కగా సంబోధిస్తూ) ప్రెస్ మీట్‌ను కేటీఆర్ గుడ్డిగా ఫాలో అయ్యి గుంతలో పడ్డారని ఎద్దేవా చేశారు. సింగరేణిలో ప్రవేశపెట్టిన ఎండీవో విధానం వల్ల సంస్థకు భారీ నష్టం వాటిల్లుతోందని, బీఆర్ఎస్ హయాంలో రూ. 25 వేల కోట్లుగా ఉన్న అప్పులు, కాంగ్రెస్ వచ్చేసరికి రూ. 50 వేల కోట్లకు చేరాయని ఆవేదన వ్యక్తం చేశారు. నైనీ టెండర్లు రద్దు చేసినట్లే, ఎండీవో విధానాన్ని కూడా వెంటనే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో మీడియా ధోరణిపై కూడా కవిత తీవ్రంగా స్పందించారు. దళిత మహిళా ప్రజాప్రతినిధులపై కొన్ని ఛానళ్లు అసభ్యకర కథనాలు వేయడం బాధాకరమని, లైన్ దాటిన జర్నలిస్టులపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను సమర్థిస్తూనే, అరెస్టు చేసే విధానాన్ని ఖండించారు. కేటీఆర్ తనపై కథనం వస్తే ఒకలా, దళిత మహిళలపై వస్తే మరోలా స్పందించడం ఆయన ద్వంద్వ నీతికి నిదర్శనమని విమర్శించారు. అలాగే ఫోన్ ట్యాపింగ్ విచారణ ఒక జోక్‌లా మారిందని, తనలాంటి బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం లేదని, కేవలం మున్సిపల్ ఎన్నికల కోసమే ప్రభుత్వం ఈ డ్రామాలు ఆడుతోందని మండిపడ్డారు. తమ రాజకీయ భవిష్యత్తుపై స్పందిస్తూ, కాంగ్రెస్ ఒక 'లూజర్ పార్టీ' అని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో గెలిచేది తమ 'జాగృతి పార్టీ'యేనని ధీమా వ్యక్తం చేశారు. తాను కాంగ్రెస్‌లో చేరుతానంటూ వస్తున్న వార్తలను ఆమె కొట్టిపారేశారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌నే తమ పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని, ఆయన వస్తే నేషనల్ కన్వీనర్ పదవి ఇస్తామని ఆఫర్ ఇచ్చారు. త్వరలోనే తెలంగాణ జాగృతి తరఫున ఒక ప్రతినిధి బృందం ఒడిశాలోని నైనీ బ్లాక్‌ను సందర్శిస్తుందని, తాము ఎప్పుడూ కార్మికుల పక్షానే పోరాడుతామని కవిత స్పష్టం చేశారు.

# కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా రథసప్తమి వేడుకలు...



కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో రథసప్తమి పర్వదినాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారికి సూర్య నమస్కారాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు సూర్యప్రభ వాహనంపై ఆలయ మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే ఆలయ ధర్మకర్తలు చెల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, పెండ్యాల భవాని, చలుమూరు రాంబాబు, గంగవరపు పద్మావతి, వాడపల్లి సుందర శేషావతారం, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. స్వామి వారి ఊరేగింపులో పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని భక్తి పారవశ్యంతో స్వామి వారిని దర్శించుకుని తరించారు. రథసప్తమి సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తుల జయజయధ్వానాలతో మార్మోగాయి.

ఈ సందర్భంగా ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.

# ఆపదలో ఉన్న వారికి అండగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

- బాలానగర్ యువకునికి CMRF చెక్కు పంపిణీ



ఇది కద నిజం,బాలానగర్: ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) పేద ప్రజలకు వరంలా మారుతోందని, అనారోగ్యంతో ఇబ్బంది పడే ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రత్యేక సహకారంతో బాలానగర్ మండలానికి చెందిన అల్లాడి శ్రీనివాస్ అనే యువకునికి ప్రభుత్వం నుండి సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. ఈ చెక్కును బాలానగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ నాయక్ బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తక్షణమే స్పందించి తగిన సాయం అందిస్తున్నారని కొనియాడారు. పేద ప్రజల ఆరోగ్యంపై ఎమ్మెల్యే చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ వల్ల అనేకమందికి వైద్య ఖర్చుల భారం తగ్గుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ (AMC) డైరెక్టర్ భాస్కర్ గౌడ్, బాలానగర్ మండల మైనారిటీ అధ్యక్షులు రఫీక్ తదితరులు పాల్గొన్నారు. అనారోగ్య సమయంలో తనకు ఆర్థికంగా తోడ్పాటు అందించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి, అలాగే చెక్కు మంజూరులో కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు బాధితుడు శ్రీనివాస్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ రెండురోజుల్లో




నిజామాబాద్: మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ పై నిజామాబాద్ జిల్లా వేదికగా మంత్రి ఉత్తమ్ముమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ రెండురోజుల్లో వచ్చే అవకాశాలున్నాయని మంత్రి అన్నారు. నగరంలో మున్సిపల్ ఎన్నికలపై సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ రెండురోజుల్లో వచ్చే అవకాశాలున్నాయని అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో నగరంలోని వంశీ హోటల్లో నిజామాబాద్ అర్బన్, బోధన్, ఆర్మూర్, మున్సిపాలిటీల సమీక్షకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్తో పాటు బోధన్, భీమ్గల్, ఆర్మూర్ మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి రెండో వారంలో మున్సిపాలిటీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో నేటి నుంచి కౌంటింగ్ పూర్తయ్యే వరకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో 60 డివిజన్లకు గాను కేవలం రెండు డివిజన్లు మాత్రమే కాంగ్రెస్ గెలుపొందిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రెండేళ్లుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని వీటిని ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రభుత్వ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని పేర్కొన్నారు.